జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 9 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 4




## మాజీ తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మాణిక్యరావు ఠాక్రే ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం హైదరాబాద్ కు వచ్చిన మాజీ తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే ని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకా చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం, పార్టీ వ్యవహారాలు మరియు ఇతర ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్నేహపూర్వకంగా చర్చలు జరిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు

మిగతా 2 లో...



# విదేశాల్లోని తెలంగాణ వలస కార్మికుల రక్షణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి...?

లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

- లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విదేశాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి రక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు.
పార్లమెంట్ వర్షాకాల సమావేశాల

మిగతా 2 లో...

# ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు..

- బ్రెయిన్ డెడ్.. 5 లక్షల వరకు ఖర్చు.
- కల్లూరు గురుకుల కళాశాల కామర్స్ లెక్చరర్.

**కల్లూరు ఆగస్టు 08 ప్రజా జ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీ శాంతి నగర్ నివాసి మల్లాది సీతారాములు ప్రైవేట్ లెక్చరర్ గా జీవితాన్ని అత్యంత పేదరికం నుండి మొదటి జనరేషన్ చదువుకున్న వ్యక్తి గా పట్టుదలగా మార్గదర్శిగా నిలబడ్డాడు. అయినా పేదరికం యమ పాశంల సీతారాముల అత్యంత పాసివికం గా అనారోగ్యపు అంచు పై నిలబెట్టింది.ఎంతోమంది విద్యార్థులకు



మిగతా 2 లో...

# అన్నదమ్ముల అనుబంధం కమనీయం రక్షా బంధనం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థాని కఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధన ఉత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు రక్షాబంధన్ తయారీ రాఖీ తయారీ పోటిని నిర్వహించారు గెలుపొందిన తల్లిదండ్రులకు ప్రశంసా పత్రాన్ని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో ఉన్న అన్నా చెల్లెలు అక్క తమ్ముడు ఆయన విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టుకుని మిఠాయిలు తిని

మిగతా 2 లో...

## జాతీయ కౌన్సిల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఉపాధ్యక్షులు బాబురావు



**తల్లాడ(కొణిజర్ల), ఆగస్టు 8 (ప్రజాజ్యోతి ):**ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులుగాఏకిగ్రీవంగా ఎన్నికైన టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ,యూనియన్ సీనియర్ నాయకులు నలజాల వెంకటరావు లకు యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్య క్షులు మోటపోతుల బాబురావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలి యజేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో కన్నుల పండుగగాఎన్ని కైన జాతీయ కౌన్సిల్ సభ్యులకు జరిగిన అభినందన కార్యక్రమంలో యూ నియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మైసా పాపారావులు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావు పుష్ప గుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లా జర్నలిస్టు నేతలు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..

(మొదటి పేజీ తరువాయి...)
విద్యాబోధనలు చేసిన వ్యక్తికి అనారోగ్యంతో హాస్పటల్లో జీవన మరణం పోరాటం చేస్తున్న మల్లాది సీతారాములు యొక్క వైద్య ఖర్చుల నిమిత్తం శాంతి నగర్ వాసులు 35వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. సీతారాముల వైద్య ఖర్చుల నిమిత్తం చాలా డబ్బులు అవసరం అవుతాయని, దాతలు ముందుకొచ్చి ఆదుకోవాల్సింది గా శాంతి నగర్ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు కోరుతున్నారు. కనుక సహాయం చేయాలి తమ హస్తం కూడా ఉండాలి అనుకునే వాళ్లు 9000067006 నెంబర్ కు ఫోన్ పే చేయగలరు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి కోడూరు కిరణ్ కుమార్, కిన్నెర ఆనందరావు, ఖమ్మంపాటి నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ జయమ్మ, సూపర్వైజర్ సత్యవతి, గుర్రాల సుధీర్ కుమార్, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, ఖమ్మంపాటి అప్పారావు, పాల్గొన్నారు

## అన్నదమ్ముల అనుబంధం కమనీయం రక్షాబంధనం

(మొదటి పేజీ తరువాయి...)
ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ఉత్సవమని అన్నారు ఇంటి ఆడపడుచు ఆయన చెల్లెలికి అన్న సర్వదా రక్షగా ఉంటానని ప్రతిజ్ఞ చేయడం ఉండాలని కోరుకోవడమే ఈ రక్షాబంధన ఉత్సవమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేం ద్రప్రసాద్ మాట్లాడుతూ రక్షాబంధనం అనేది కుటుంబంలోని అక్క తమ్ముడు అన్నా చెల్లెలు యొక్క అనుబంధాలు ప్రేమలకు గుర్తని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి ఆగస్టు08 ( ప్రజాజ్యోతి) .** వేంసూర్ మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన బోళ్ల చెన్నారావు, నాగమణి కుమార్తె నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీ ర్వదించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,కల్లూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతి పాదనలు అందించాలని, అవ సరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు.ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలి గించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని,మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు.ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతి పాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.కళావతి బాయి,డి సిహెచ్ఎస్ డా.రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చివరిపంట వరకు రైతులకు సాగునీరు అందిస్తాను... డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).** రైతులకు చివరి పంట పండేందుకు సాగునీరు రైతుకు అందిస్తానని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం బేతుపల్లి పంట కాలువలో పూడికను తీసే ప్రక్రియను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పూడికతో కూడుకొని ఉన్నదని, రైతులకు సరైన సమయంలో నీరు అందించకపోతే పంట పండక రైతు ఇబ్బంది పడతాడు అనే ఉద్దేశంతోటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట కాలువలు అన్నిటిలోనూ పూడిక తీసి రైతులకు చివరి గింజ పండేంతవరకు నీటిని అందిస్తానని అన్నారు. పూడిక తీయడం ద్వారా నీరు సులభంగా రైతుకు అందుతుందని, ఆటంకాలు లేకుండా నీరు సాఫీగా వెళుతుందని, వర్షాలు సకాలంలో పడినా, పడకపోయినా పంట కాలువల ద్వారా వెళ్లే నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని,ఉపయో గించుకోవాలని అన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ డిఈ మరియన్న, కాంగ్రెస్ నాయకులు శివ వేణు,దొడ్డ శ్రీనివాసరావు,బాల సత్యనారాయణ,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కార్మిక వర్గ క్యూబా దేశాన్ని కాపాడుకుందాం.

- **సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్.**



**సత్తుపల్లి ఆగస్టు08(ప్రజా జ్యోతి).** అమెరికా దేశ సామ్రాజ్య వాద దాడి నుండి కార్మికవర్గ శ్రేయస్సు కోసం పని చేస్తున్న క్యూబా దేశాన్ని కాపాడు కోవడం ప్రపంచ దేశాలలో గల కార్మిక వర్గానీదని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హమాలీ కార్మికులతో కలసి మల్లూరు క్యూబా సంఘీభావ నిధిని జోలె పట్టి సేకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లూరు మాట్లాడుతూ అమెరికా క్యూబా దేశాన్ని తనలో విలీనం చేసుకోవడానికి క్యూబా పై ఆంక్షలు విధించి ఇతర దేశాల నుండి ఆహార,వాణిజ్య ఎగుమతులు జరగకుండా ఐకాస ద్వారా అడ్డుకునే కుట్ర చేస్తుందని అన్నారు.ప్రపంచంలో కమ్యూనిస్టు దేశాలను లేకుండా చేసే దానికి అమెరికా కుటి లయత్నాలు చేస్తుందని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరస అప్పారావు,సత్యనారాయణ,బజారు,సాయి,రామారావు,నాగరాజు లతో పాటు మరో 20 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## విదేశాల్లోని తెలంగాణ వలస కార్మికుల రక్షణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి

(మొదటి పేజీ తరువాయి...)
సందర్భంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాల వారీగా వలస కార్మికుల గణాంకాల వివరాలను కోరారు. దీనికి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.విదేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికులు 45,000 మందికి పైనే ఇమ్మిగ్రేషన్ చెక్ రిక్వెస్ట్ ( ఈసిఆర్) పాస్ పోర్ట్ లను కలిగి ఉన్న..18 కేటగిరీ దేశాల్లో ఉపాధికి వెళ్ళిన భారతీయ కార్మికుల ఈ మైగ్రేట్ పోర్టల్ ద్వారా మంత్రిత్వ శాఖ పూర్తి డేటాను సేకరిస్తుందని విదేశాంగ శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఇలా ఇతర దేశాల్లో వివిధ పనులు చేసుకుంటున్న భారతీయ కార్మికులు ఈ ఏడాది గణాంకాల ప్రకారం 16,06,964 మంది ఉన్నారని.. ఇందులో తెలంగాణకు సంబంధించి 2020లో 2,984 మంది ఉండగా ఆ సంఖ్య 2025 నాటికి 45,213కు చేరినట్లు పేర్కొన్నారు.భద్రతకు కాన్సులేట్ ఎప్పుడూ సిద్ధమే విదేశాల్లో ఉన్న తెలంగాణ కార్మికులతో సహా అన్ని రాష్ట్రాల వారి భద్రత, రక్షణకు రాయబార కార్యాలయం కాన్సులేట్ పనిచేస్తుందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.ఈ–మెయిల్,అత్యవసర ఫోన్ నెంబర్లు,వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సంప్రదించగానే స్పందించేందుకు ప్రత్యేక విభాగాలు, దుబాయ్, రియాద్, జెడ్డా, కౌలాలంపూర్ కీలక ప్రదేశాల్లో భారతీయ సహాయత కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిపారు.కార్మికుల పని ప్రదేశాలను పరిశీలించి, అక్కడ యజమానులతో సంప్రదించి సూచనలు చేస్తాయని తెలిపారు.మహిళా కార్మికుల పక్షాన ప్రత్యేక రిక్రూట్ ఏజెన్సీలు విదేశాల్లో పనులకు వెళ్లే మన దేశ మహిళా కార్మికులను నియమించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రిక్రూటింగ్ ఏజెన్సీ లకు మాత్రమే అధికారం ఇచ్చినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. కష్టాల్లో ఉన్న భారతీయ పౌరులకు ఆర్థిక,చట్టపర సహాయం అందించేందుకు ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ ఐ సిడబ్ల్యూఎఫ్ వినియోగించుకుని అత్యవసర సమయాల్లో మన దేశానికి రప్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## కరెంట్ షాక్ రాకుండా నైలాన్ తాడునే వాడాలి... ఏ.డి.ఈ ప్రసాద్ బాబు.

- **కాకర్లపల్లి లో ఎలక్ట్రిక్ షాక్ పై అవగాహన.**



**సత్తుపల్లి ఆగస్టు 08 (ప్రజా జ్యోతి).** కరెంట్ షాక్ రాకుండా బట్టలు ఆరేసు కునేందుకు నైలాన్ తాడును మాత్రమే వాడాలని ట్రాన్స్ కో ఏ.డి.ఈ ప్రసాద్ బాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ పై గ్రామస్తులకు ఆయన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టలు ఆరేసుకునేందుకు, ఇంకా ఏ పని నిమిత్తం అయినా నైలాన్ తాడును మాత్రమే వాడాలని, ఐరన్ వాడితే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని, దాని వలన ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని గ్రామ స్తులందరికీ తెలియజేశారు. ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఐరన్ తీగను వాడొద్దని సూచించారు. ఒక ఇంటిలో వారే స్వయంగా నైలాన్ తాడును తీసుకువెళ్లి బట్టలు ఆరేసుకునేందుకు ఇంట్లో కట్టి చూపించారు. నైలాన్ తాడు వలన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలు జరగవని, కరెంటు షాక్ లపై అవగాహన కల్పించారు.కరెంటు వైర్లు ఏమైనా డామేజ్ అయినా,తొందరపడి ముట్టుకోవద్దని, ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, కరెంటు విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దు అని, మనం తీసుకునే జాగ్రత్తలతో ప్రాణాలను నిలబె ట్టుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ రామారావు, జూనియర్ లైన్ మెన్ చంద్రశేఖర్ గ్రామస్తులు ఉన్నారు.

# త్రివేణి పాఠశాలలో వరలక్ష్మీ వ్రత శోభ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత వేడుకన నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయినులు వరలక్ష్మీ వ్రతమునకు సంబంధించిన ఏర్పాట్లు చేసి పాఠశాల విద్యార్థినులతో కలిసి వ్రతమును ఆచరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాల్గొని విద్యార్థినులను ఆశీర్వదించారు ప్రతి పండుగ ప్రతి ఉత్సవము త్రివేణి పాఠశాలలో నిర్వహించడం వెనక విద్యార్థినీ విద్యార్థులకు ఆయా పండుగల పట్ల అవగాహన కల్పిస్తూ వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ స్త్రీల పండుగలో వరలక్ష్మీ వ్రతం అతి ముఖ్యమైనదని విద్య వినయం వివేకం ధనము ధాన్యము మొదలైన అష్ట లక్ష్మి అనుగ్రహము అందరికీ కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోదరసోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు.కుటుంబ విలువలు,ఆప్యాయతలు పెంపొందించే ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య స్కూల్ ముస్తఫా నగర్ శాఖలో ఘనంగా రాఖీ పండుగ సంబరాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ముస్తఫా నగర్ బ్రాంచ్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లోటస్ బ్రాంచ్ లో రాఖీ పండగను విద్యార్థులు ,అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ రాఖీ పండుగను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాల ప్రాంగణం లో సాంస్కృతిక వాతావరణాని తలపించింది. పిల్లలు ఒకరికి ఒకరు సోదరి సోదర భావంతో రాఖీ పూలను కట్టుకోవడం జరిగింది .ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఈ రకమైన సంప్రదాయః కార్యక్రమాల ద్వార పిల్లలో సంస్కృతి భక్తి భావన పెరుగుతోంది అని పేర్కున్నారు.ఈ రాఖీ సంబరాలలో విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్,ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ కృష్ణ గౌతమి, హైస్కూల్ ప్రవీణ్, ప్రైమరీ ఇంచార్జి వినీత, పిపిటి ఇంచార్జి తన్వీర్,ఉపాధ్యాయలు ,తల్లి తండ్రులు పాల్గున్నారు.

## కొత్తపల్లి మందాకినీకి డాక్టరేట్



**కల్లూరు ఆగస్టు 08 ప్రజా జ్యోతి:** కల్లూరు పట్టణం శాంతి నగర్ వాసి కొత్తపల్లి మందాకిని కి ఉస్మానియా యూనివర్సిటీ నందు కంప్యూటర్సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో, ప్రొఫెసర్ k.శ్యామల పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను, డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగినది.కొత్తపల్లి మందాకిని.. చిన్నప్పటి నుంచి చదువులో చాలా చురుకుగా ఉండేది. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ గవర్నమెంట్ విద్యాలయాల్లో డిస్టింక్షన్ తో కంప్లీట్ చేయడం జరిగినది. తండ్రి కొత్తపల్లి. గోపాల రావు.TSRTC రిటైర్డ్ డ్రైవర్.. తల్లి .సుగుణమ్మ గృహిణి.. భర్త. అన్వేష్. ములుగు జిల్లా నందు.. సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా మహిళలు విద్యావంతులైతేనే సమాజం కుటుంబం ఉన్నత స్థితికి చేరుకుంటుంది అని ఆచార్యులు, గ్రామ పెద్దలు మరియు బంధుమిత్రులు కొత్తపల్లి మందాకిని అభినందించడం జరిగినది.

## కిష్టయ్య బంజర్ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్




**కల్లూరు ఆగస్టు 08 ప్రజా జ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర మరియు కప్పల బంధం గ్రామాల్లో శానిటేషన్ లో భాగంగా డ్రై డే ఫ్రైడే పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో గ్రామ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమం జరిగింది. నిల్వ ఉన్న నీటి పాత్రలు, నీటి గుంటలు, డ్రమ్ములు, టైర్లు, వంటివి పరిశీలిస్తూ, పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ అధికారి రాయల ప్రసాద్





**తల్లాడ, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి ) :** విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశానుసారము తల్లాడ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లారం గ్రామంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారి రాయల ప్రసాద్ విద్యుత్ షాక్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గృహములలో వస్త్రములు ఎండపెట్టుకునే, ఇతర అవసరముల నిమిత్తమై కట్టుకునే దండెములు ఇనుప తీగతో కట్టటం వలన గృహములోని విద్యుత్ వైరింగ్ తీగలు, ఫాన్లు లేక నీటి మోటర్లు షార్ట్ అయినప్పుడు వాటినుంచి రిటర్న్ విద్యుత్ సరఫరా జరిగి బట్టలు ఎండవేస్తున్న ఇనుపతీగ ద్వారా షాక్ తగిలి ఎంతోమంది మృత్యువాత పడటం జరుగుతున్నది. ఇట్టి సంఘటనలను నివారించుటకు వినియోగదారులకు, ప్రజలకు అవగాన కల్పించి ఇనుపతీగ దండెము స్థానంలో ప్లాస్టిక్ లేక నైలాన్ వైరును దండెము గా కట్టుట వలన ప్రయోజనములపై అవగాహన చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో తల్లాడ విద్యుత్ శాఖ సిబ్బంది, మల్లారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాస్టర్లు, క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసమే టీసీసీ ఏర్పాటు

- టీసీసీ సమావేశంలో బిషప్ డేవిడ్ సుదర్శనం వెల్లడి






**తల్లాడ, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** సమాజంలో పాస్టర్లు, క్రైస్తవులు ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సంస్థను స్థాపించినట్లు టిసిసి వ్యవస్థాపక అధ్యక్షులు, బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం అన్నారు. గురువారం కల్లూరు మండలం ముగ్గువెంకటపురం గ్రామంలో ఆ సంఘం సమావేశం జైపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ప్రభుత్వం పాస్టర్లకు ఇచ్చి న వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై దాడులను అరిక ట్టాలని, కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ యం. నిరీక్షణ రావు, నియోజకవర్గ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరావు, ప్రేయర్ సెల్ అధ్యక్షులు జాషువా రెడ్డి, డేవిడ్ పాల్, సెక్రటరీ మార్క్ పాల్గొన్నారు.

## సోదరి సోదరీమణుల అనుబంధానికి ప్రతిక రాఖి పర్వదినం

- బాలాజీ విద్యా సంస్థల్లో ముందస్తుగా రాఖీ వేడుకలు



**కల్లూరు ఆగస్టు 08 ప్రజా జ్యోతి:** కల్లూరు లోని బాలాజీ హై స్కూల్ నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బాలాజీ హై స్కూల్ నందు ముందస్తుగా రాఖీ ఘనంగా వేడుకలను నిర్వహించారు, ముందుగా పాఠశాలలోని విద్యార్థి నులచే, విద్యార్థులకు రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వలసాల బాలాజీ రాఖీ పండుగ విశిష్టతను తెలియజేస్తూ, రాఖీ పండుగ అనేది అక్క తమ్ముళ్లు, అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక అని , సోదరి తనకు సోదరుడు ఎప్పుడు రక్షణగా ఉండాలని, కోరుకుంటుందని, అదేవిధంగా తన సోదరుడు ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో ఎల్లప్పుడూ సుఖంగా ఉండాలని కోరుకుంటూ, రాఖీని కడుతుందని తెలిపారు, అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ సోదరి సోదరీమణుల తో చక్కటి అనుబంధాన్ని పెంచుకుంటూ, కలకాలం కలిసి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం.గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు.నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, గోడౌన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆర్.అండ్ బి. అధికారుల ను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉం డకుండా, గోడలలో నీరు ఇంకకుండా పటిష్ట చర్యలు తీసుకోవా లని సూచిం చారు.అనంతరం సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఏం.ఏ. రాజు,డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఈఈలలిత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి 10వేలు అందించిన పాస్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ



**తల్లాడ(వైరా), ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ రెండో సంవత్సరం హైదరాబాద్ హిందూ కాలేజీలో డేటా సైన్స్ చదువుతున్న ఏన్కూర్ కు చెందిన నిరుపేద విద్యార్థి కారుమంచి వినయ్ కు రూ 10.000 లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం గుట్టబడి స్కూల్ నందు లయన్స్ సభ్యుల మధ్య అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు, ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో అమ్మవారికి పూజలు చేసిన రేగళ్ల శ్రీనివాసరావు



**తల్లాడ, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** తల్లాడ పట్టణంలోని వైరా వైపు వెళ్లే రోడ్డులో పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం, శ్రావణ శుక్రవారం సందర్భంగా తల్లాడ మండలంలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వెదురు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదేవిధంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రేగళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పంటలు బాగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు పాల్గొన్నారు.

## వరాలివ్వు ... వరలక్ష్మి మాత





**పాలేరు ఆర్సీ ఆగష్టు 08 ప్రజా జ్యోతి:** పట్టణంలోని వరలక్ష్మి వ్రతాన్ని మహిళ లు భక్తి శ్రద్ధలతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. శుక్రవారం లక్ష్మీదేవికి ఇష్టమైన రోజు కావడంతో ప్రజలు తెల్లవారుజామునే తమ ఇళ్లల్లోని వరలక్ష్మిని కొలువు దీర్చి రకరకాల పుష్పాలతో అలంకరణలు చేసి, నూతన వస్త్రాలతో విశేషంగా అలంకరించారు. అమ్మవారిని పూజించే ధూప దీప నైవేద్యాలు సమ ర్పించారు.పూజ అనంతరం ముత్తయిదువులు తమ సౌభాగ్య పదిలంగా ఉం డాలని తోటి ముత్తయిదువులను ఇళ్ళకు ఆహ్వానించి పసుపు, కుంకుమ, జాకీట్ ముక్కలు, నానబెట్టిన శనగలు, పెసలు వాయినంగా సమర్పించి వ్రతాన్ని పూర్తి చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన కోసం

- మండల కేంద్రంలో ఈనెల 12న ధర్నా
- బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద వైఖరి
- బిజెపి రాష్ట్రాల్లో ఒకలా.. తెలంగాణలో మరోలా..!
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్




**పాలేరు ఆర్సీ ఆగస్టు08 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 12న మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో ఎడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శివర్గ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన పూర్తి అయిందని దీని ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని పార్టీల రాజకీయ పార్టీలూ మద్దతు ఇచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ అమల్లో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ను అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సును పంపిస్తే గవర్నర్ జాప్యం చేస్తున్నారని విమర్శించారు.

### బిజెపి రాష్ట్రాల్లో ఒకలా.. తెలంగాణలో మరోలా

బీసీ రిజర్వేషన్లను బిజెపి పాలిత ప్రాంతాలలో అమలు చేస్తూ ఆ పార్టీ నాయకులు ఇక్కడ అడ్డుకోవడం బిజెపి ద్వంద వైఖరి బయటపడిందని విమర్శించారు.బిసి రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని అక్రమ డిమాండ్ ను బిజెపి ముందుకు తీసుకొస్తుందని, కానీ గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణలో మాత్రం అమలు చేయకూడదని అడ్డు తగడమేంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఆలోచించి, బిసి రిజర్వేషన్లకు అందరూ మద్దతు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు. బిసి 42 శాతం రిజర్వేషన్ అమల్లో కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు.దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టాలన్న ఎన్నికల కమిషన్ ప్రత్యామ్నాయని బిజెపి స్వార్థపూరితంగా ఉపయోగించుకుంటుందని, సవరణ పేరు తో దొంగ ఓట్లను బిజెపి భారీ నేరపూరిత మోసానికి పాల్పడుతుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 1,00,250 దొంగ ఓట్లు ఉన్నట్లు రుజువైందని, దేశంలో బిజెపి ఇలాంటి మోసాలకు పాల్పడి, ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, బషీరుద్దీన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కార్తిక్, పాల్గొన్నారు.

## సేంద్రియ రైతు బజార్, సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ లో వరలక్ష్మి వ్రతం వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పట్టణంలోని సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, సేంద్రియ రైతు బజార్ మార్కెట్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం లక్ష్మీదేవికి ఇష్టమైన రోజు కావడంతో మార్కెట్లో అమ్మవారిని నిలుపుకొని కొలువు దీర్చి రకరకాల పుష్పాలతో అలంకరణలు చేసి,నూతన వస్త్రాలతో విశేషంగా అలంకరించారు. అమ్మవారి ని పూజించే ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.పూజ అనంతరం ముత్తయిదువులు తమ సౌభాగ్య పదిలంగా ఉండాలని తోటి ముత్తయిదువులను మార్కెట్ కి అవమానించి పసుపు, కుంకుమ, జాకీట్ ముక్కలు,నానబెట్టిన శనగలు, పెసలు వాయినంగా సమర్పించి వ్రతాన్ని పూర్తి చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తధానంతరం మార్కెట్లో ఉన్న మహిళలందరూ ఆటపాటలతో మార్కెట్లో సంతోషంగా ఆనందించారు.

## డిలైట్ కేఫ్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం టౌన్ లో మమత రోడ్డు నందు నూతనంగా నిర్మించిన డిలైట్ కాఫీ సెంటర్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,మహమ్మద్ ఆశ్రిఫ్, 20 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యల్నాటి కోటి ,సమీర్ ,కుక్కల మహేష్,బెల్లంకొండ వాసు, కమతం రామకృష్ణ, నాగండ్ల దీపక్ చౌదరి,ఆకాష్ నాయుడు ,కాఫీ షాపు యజమాని సిద్దు తదితరులు పాల్గొన్నారు.

